జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com



# మద్యం.. కల్తీ!



* సరుబుజ్జిలి పీఆర్ వైన్‌షాప్‌పై ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారుల దాడి
* 10.88 లీటర్ల కల్తీ మద్యం స్వాధీనం
* ఆ షాపు.. టీడీపీకి చెందిన వ్యక్తిది
* కల్తీ మద్యంపై ఎవరైనా ప్రశ్నిస్తే.. ఎమ్మెల్యే గారి తాలూకా అంటూ నిర్వాహకుల సమాధానం
* ఓనర్‌పై కేసు కట్టకుండా అధికారులపై ఒత్తిడి
* చివరకు సేల్స్‌మెన్‌లపై కేసు నమోదు

**శ్రీకాకుళం, నవంబరు 28(వార్త):** జిల్లాలోని పలు మద్యం షాపుల్లో కల్తీ మద్యం జోరందుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఇటీవల ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు తూతూమంత్రంగా తనిఖీలు చేశారు. మద్యం కల్తీ నివారణకు బాటిల్స్‌పై ఉన్న క్యూర్ కోడ్ స్కాన్ చేయాలని కూడా మందుబాబులకు అవగాహన కల్పించారు. ఆ తర్వాత పట్టించుకోవడం మానేశారు. మందుబాబులకు ఏం తెలుస్తుందిలే అంటూ కొందరు మళ్లీ మద్యం కల్తీ దందా షురూ చేశారు. ప్రభుత్వానికి లక్షల రూపాయాలు కట్టామని, ఆ మొత్తం తక్కువ సమయంలో ఈ కల్తీ మద్యం వ్యాపారం ద్వారా సొమ్ములు చేసేసుకోవచ్చని మద్యం షాపుల నిర్వాహకులు కొందరు ఈ దందాను మళ్లీ ప్రారంభించేశారు. జిల్లాలోని మద్యం షాపులన్నీ కూడా టీడీపీకి చెందిన ఎమ్మెల్యేల అనుచరుల చేతుల్లోనే ఉంది. మద్యం ధర పెంచాలన్నా, కల్తీ చేయాలన్నా, బెల్టులకు పంపిణీ అంతా వీరి కనుసన్నల్లోనే జరుగుతోంది. ఇదంతా బహిరంగ రహస్యమే. ఈ విషయం ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారులు, పోలీసులకు తెలిసినా నెలవారీ మామూళ్లు అందుతుండడం ఒకవైపు, మరోవైపు ఈ షాపులు ఎమ్మెల్యే గారి తాలూకా అంటూ నిర్వాహకులు చెబుతుండడంతో వారు సైతం అటువైపు చూడడం మానేశారు. ఒకవేళ మద్యం షాపునకు వారు వెళితే.. ఎమ్మెల్యేకు ఫోన్ చేస్తాం.. మాట్లాడండి అంటూ ఫోన్ ఇస్తున్నారు. తమకెందుకులే ఈ తలంటు అంటూ వారు వెనుదిరిగిపోతున్నారు.

సరుబుజ్జిలి పీఆర్ వైన్‌షాప్‌పై పట్టుబడిన కల్తీ మద్యం

సరుబుజ్జిలి మండల కేంద్రంలోని పీఆర్ వైన్ షాప్‌పై శుక్రవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు నిర్వహించారు. 10.88 లీటర్ల కల్తీ మద్యం స్వాధీనం చేసుకున్నారు. లీటరు పరిమాణం గల తొమ్మిది వాటర్ బాటిళ్లలో నింపిన కల్తీ మద్యంతో పాటు నీరు కలిపి ఉన్న 11 నిబ్ బాటిళ్లను పట్టుకున్నారు. ఆ సమయంలో షాపులో విధులు నిర్వహిస్తున్న నాగేశ్వరరావు, శ్రీనివాసరావుపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. దాడులు చేసిన వారిలో జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పల్ల మురళీధర్‌తోపాటు సిబ్బంది రమణ, విజయ్, వెంకటేష్, గాలిబ్ ఉన్నారు.

## టీడీపీకి నేతకు చెందిన షాపు..

టీడీపీ నేత పైడి ముఖలింగం సరుబుజ్జిలిలో ఉన్న పీఆర్ వైన్స్ నిర్వహిస్తున్నాడు. కొంతకాలంగా ఈ షాప్‌లో కల్తీ మద్యం అమ్ముతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో కొందరు దీనిపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. ఎవరైనా మద్యం కల్తీ, అధిక రేట్ల, లూజ్ సేల్స్‌పై ప్రశ్నిస్తే ఎమ్మెల్యే గారి తాలూకా అంటూ చెప్పుకుంటూ ఆ టీడీపీ నేత తన అనుచరులతో దాడులు కూడా చేస్తున్నట్టు బహిరంగంగా విమర్శలు ఉన్నాయి.

ఒత్తిడితో.. కేసు పక్కదారి

## పీఆర్ వైన్స్‌లో కల్తీ మద్యం


పట్టుబడినప్పటికీ ఆ తప్పిదాన్ని సేల్స్‌మెన్లపైకి నెట్టివేసినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. షాపు యజమాని పైడి ముఖలింగం తనపై కేసు లేకుండా పెద్ద ఎత్తున ఎక్సైజ్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులపై ఒత్తిడి తెచ్చినట్టు తెలుస్తోంది. ఆ శాఖలో తనకు తెలిసిన ఓ ఉన్నతాధికారితో ఓ ప్రజాప్రతినిధితో ఒత్తిడి చేయించడంతో తనపై కేసు లేకుండా చూసుకున్నట్టు సరుబుజ్జిలిలో గుసగుసలు వినిపించాయి.






## దొంగ పరార్?

**శ్రీకాకుళం క్రైం, నవంబర్ 28 (వార్త):** నరసన్నపేట మండలంలోని పల్లిపేట జంక్షన్ వద్ద పలు షాపుల్లో చోరీలకు పాల్పడిన వ్యక్తిని స్థానికులు పట్టుకుని నరసన్నపేట పోలీసులకు ఇటీవల అప్పగించారు. ఆయనను సర్కిల్ కార్యాలయంలో పోలీసులు విచారణ చేపడుతున్నారు. అయితే చోరీకి పాల్పడిన వ్యక్తి పోలీసుల కన్నుగప్పి సర్కిల్ కార్యాలయం నుంచి మూడు రోజులు కిందట పరారైనట్టు తెలుస్తోంది. ఇంకా ఆ వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేయలేదని తెలిసింది. దీనిపై పోలీసులు మాత్రం నోరు విప్పడం లేదు.




## కళ్లెదుటే తల్లి మృతి

* స్కూటీపై ఆసుపత్రికి తల్లిని వెళుతుండగా ఢీకొన్న లారీ * అక్కడికక్కడే తల్లి మృతి * కన్నీరుమున్నీరైన కుమారుడు

## వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

లోపల పేజీల్లో

కీ॥శే॥ యెరుకోల సోమేశ్వరరావు గారు
రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు
గున్నయ్య నగర్, హరిపురం, మందస మండలం
జననం: 30-08-1957 మరణం: 18-11-2025

ఆదర్శమూర్తికి అశ్రుతాంజలి

మంచితనం, మానవత్వం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిత్వంతో మాతో ప్రేమానురాగాలతో మెలగి మా ఉజ్వల భవిష్యత్తుకు ఎంతగానో శ్రమించి, సమాజంలో ఒక ఉత్తమ ఉపాధ్యాయునిగా పేరు ప్రతిష్టలు సంపాదించిన మీరు భౌతికంగా మా నుండి దూరమైనను మీ మధుర స్మృతులు మేము మరువలేకున్నాం. దైవ సన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

బాధాతప్త హృదయాలతో...

భార్య: శ్రీమతి యెరుకోల విజయలక్ష్మి
కుమారుడు - కోడలు : వై. వెంకట సమీర్ చక్రవర్తి - సాయిదుర్గ పూర్ణిమ
మనుమడు, మనుమరాలు : చి॥ వెంకట ఆరుష్, చి॥ బంగారం
కుమార్తె - అల్లుడు : వడ్డి మృదుల - రవికిరణ్
మనుమడు, మనుమరాలు: చి॥ ఇషాన్, చి॥శిశిర

యెరుకోల వైకుంఠరావు(లేటు)-అమరావతి వారి కుటుంబసభ్యులు
యెరుకోల మోహనరావు-సుశీలవారి కుటుంబసభ్యులు
యెరుకోల సత్యన్నారాయణమూర్తి-సూర్యకుమారి వారి కుటుంబసభ్యులు
యెరుకోల రమణారావు-సుగుణ వారి కుటుంబసభ్యులు

పెద్దకర్మ: తేది: 29-11-2025 స్థిరవారం (శనివారం) నాడు మ॥ 12 గం॥ల నుండి హరిపురం గ్రామంలో మా స్వగృహం నందు జరుగును
సెల్: 8390903578, 98859, 9885987876

# సోంపేట నుంచి శబరిమలకు అన్నదానం సరుకులు



**సోంపేట నవంబరు 28(వార్త )** కేరళ రాష్ట్రం శబరిమల పై వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానంలో ఏర్పాటుచేసిన అఖిలభారత చిన్ముద్ర ట్రస్ట్ మహా అన్నదాన కార్యక్రమానికి సోంపేట నుంచి అవసరమైన అన్నదాన సరుకులను ప్రత్యేక వాహనంలో శుక్రవారం పంపించారు.

లక్కవరం గ్రామానికి చెందిన శ్రీ హరిహర పుత్ర చిన్ముద్ర సేవాసమితి సన్నిధానం ఆధ్వర్యంలో సోంపేట, కవిటి, కంచిలి, ఇచ్ఛాపురం, మందస మండలాల శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానముల గురుస్వాముల ఆధ్వర్యంలో మహా అన్నదానమునకు అవసరమైన బియ్యం కందిపప్పు నూనె బెల్లం చింతపండు మినపగుడ్లు , గోధుమ నూక పంచదార తదితర సుమారు నాలుగు లక్షల రూపాయల విలువైన వస్తువులను ప్రత్యేక వ్యాన్ ద్వారా పంపించినట్లు లక్కవరం గురుస్వామి ఫిర్యాదు పిరియా రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగ్య కృష్ణారావు, బల్లి పుట్టుక గురుస్వామి రత్నాకర్, రాంబాబు గురుస్వామి, ముకుంద గురు స్వామి, బుజ్జి గురు స్వామి, లక్ష్మీనారాయణ గురుస్వామి, సూర్యారావు గురుస్వామి,, ఢిల్లీ రావు రమణమూర్తి, రమేష్, వేణుగోపాలరావు, భావన శ్రీకాంత్ పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన ఉండాలి

## -శ్రీకాకుళం నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ శివకుమార్





**శ్రీకాకుళం, నవంబరు 28(వార్త):** ప్రభుత్వ ఉద్యోగులు సమాచార హక్కు చట్టం పై పూర్తి అవగాహన కలిగినపుడే దరఖాస్తులకు సకాలంలో సమాచారం అందజేయగలరని నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ వై.వి.శివకుమార్ అన్నారు. శుక్రవారం ఉదయం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆర్టీఐ చట్టంపై ఉద్యోగులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టం అమలులోనికి వచ్చి 20 సంవత్సరాలు అయిన సందర్భంలో ఉద్యోగులకు అవగాహన కల్పించాలని నిర్ణయించామని చెప్పారు. చట్టము గూర్చి పూర్తి పరిజ్ఞాం ఉన్నప్పుడే దరఖాస్తులకు సకాలంలో సమాచారం అందజేయగలరని అన్నారు. పర్యావరణ సహాయ సంచాలకులు పి. ప్రసాద్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సమాచార హక్కు చట్టం గూర్చి తెలుసుకోవాలని తెలిపారు. సమాచారము అందజేయడం ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతని అందుకు చట్టం నిబంధనలు అన్నీ తెలిసిన నాడే బాధ్యతలు సక్రమంగా నిర్వహించ గలరని చెప్పారు. టౌన్ ప్లానింగ్ ఎ.సి.పి ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చట్టం గూర్చి పూర్తి అవగాహన లేకపోవడం వలన తప్పులు జరుగుతున్నాయని చెప్పారు. ఆర్టీఐ రిసోర్స్ పర్సన్ కొమ్మాజోస్యుల వసంతకుమార్ సమాచార హక్కు చట్టం నిబంధనలు, సమాచారం ఏ విధంగా అందజేయాలి, అందజయగూడని సమాచారం వంటి విషయాలను విపులంగా వివరించారు. సిబ్బంది అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో మేనేజర్ టీ.నాగరాజు, అన్ని విభాగాల పౌర సమాచార అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శిరీష ప్రజా దర్బార్



**పలాస, నవంబరు 28(వార్త):** పలాస నియోజకవర్గంలోని టిడిపి కార్యాల యం వద్ద ప్రజా దర్బార్‌ను పలాస ఎమ్మెల్యే టిడిపి నాయకులతో శుక్రవారం నిర్వహించారు. సందర్భంగా ప్రజలు తమ సమస్యలను, పలు శాఖలకు సంబంధించిన అభ్యర్థనలను ఎమ్మెల్యేకి తెలియజేశారు. ప్రజల యొక్క వ్యక్తి గత సమస్యలు, గ్రామాభివృద్ధి, పథకాల అమలు, మౌలిక వసతుల పరిష్కారం వరకు వివిధ అంశాలపై ప్రజలు అర్జీలు ఇచ్చారు. గ్రీవెన్స్‌లో ప్రజల అర్జీలను పరిశీలించి ఎమ్మెల్యే గౌతు శిరీష సంబంధిత అధికారులతో ప్రత్యక్షంగా మాట్లాడి తక్షణ పరిష్కారం కోసం ఆదేశాలు ఇచ్చారు. ప్రజల సమస్యల పరి ష్కారమే తమ ప్రభుత్వ ప్రాధాన్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ప్రజా దర్బార్‌లు నిరంతరం కొనసాగుతాయని ఆమె తెలిపారు. ఈ ప్రజాదర్బార్‌కు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను వినిపించుకున్నరు. ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రాందాస్ పేట పాఠశాలను పరిశీలించిన ఎంఈవోలు



**జలుమూరు, నవంబరు 28(వార్త):** రాందాస్‌పేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓలు బమ్మిడి మాధవరావు, ఎం.వి.ఆర్.ఎస్ ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం సిలబస్ పూర్తి చేయాలని ఉపాధ్యాయులను ఆదే శించారు. ప్రతిరోజు విద్యార్థుల నోట్ పుస్తకాలను, వర్క్ బుక్కులను తనిఖీ చేసి తగ సూచనలు విద్యార్థులకు అందజేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి మెనూ ప్రకారం చేపట్టాలన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ



**ఇచ్ఛాపురం, నవంబరు 28(వార్త):** బాల్య వివాహ రహిత భారతదేశం వైపు 100 రోజుల ప్రచారం లో భాగంగా ఈదుపురం గ్రామంలో హై స్కూల్ లో చైల్డ్ మ్యారేజ్ గురించి వివరించారు. అలాగే ఈదపురం కంద్రవాడ హై స్కూల్ లో విద్యార్థులు తో ప్రతిజ్ఞ చేశారు .బాల వివాహ ముక్త భారత్ ప్రచారంలో భారత ప్రభుత్వ మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు, హంగీర్ బెహరా, హెడ్ మాస్టర్ టీచర్స్ ఎన్జీవో స్వాతి యువకులు స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల కోసం క్యూ కట్టిన మహిళలు




**నరసన్నపేట, నవంబరు 28(వార్త):** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాల వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ఆదేశాలు జారీ చేయడంతో మహిళలు క్యూ కడుతున్నారు. శుక్రవారం నరసన్నపేటలో ఆదివారపుపేట ఎన్టీఆర్ చిల్డ్రన్ పార్క్ వద్ద నాలుగో సచివాలయ పరిధిలో దరఖాస్తులు స్వీకరించేందుకు సిబ్బంది చర్యలు తీసుకున్నారు. మాజీ సర్పంచ్ రాజేశ్వరి, మాజీ ఎంపీటీసీ నేతింటి భారతి విశ్వేశ్వర పర్యవేక్షించారు. ఈనెల 30వ తేదీ చివరి తేదీ కావడంతో మహిళలు బారులు తీరుతున్నారు.

## నేడు మందస మండల పరిషత్ సమావేశం

**మందస, నవంబరు 28(వార్త):** మందస మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశము, బడ్జెట్ సమావేశం ఈ నెల 29(శనివారం)న మధ్యాహ్నం 2గంటలకు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరుగుతుందని మండల పరిషత్ అధ్యక్షుడు డొక్కరి దానయ్య అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ వై.వెంకటరమణ తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమావేశానికి ఆయా శాఖల ప్రగతి నివేదికలతో తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## రేపు సోంపేటలో విద్యుత్ అంతరాయం

**సోంపేట, నవంబరు 28(వార్త):** సోంపేట, జింక భద్ర, బెంకిలి గ్రామాలకు ఆదివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏపీ ఈపీడీసీఎల్ పలాస ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి యజ్ఞేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. సోంపేట సబ్ స్టేషన్ లో ఆర్ డి ఎస్ ఎస్ పనులు నిర్వహించనున్నందున ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.



# మానసిక వికాసానికి క్రీడలు ఔషధం





**జి.సిగడాం, నవంబరు 28(వార్త):** మానసిక వికాసానికి క్రీడలు ఒక ఔషధం అని ఎంఈఒ అరసాడ రవి,ముల్లు శ్రీనివాసరావు, అన్నారు.శు క్రవారం మోడల్ స్కూల్ పాఠశాలలో మండల స్థాయి గిగ్స్ పోటీలను నిర్వహించారు. ఈ క్రీడాపోటీలకు ముఖ్య అతిథులుగా మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు మీసాల వెంకటరమణ,జడ్పిటిసి సభ్యుడు కాయల వెంకటరమణ,టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కుమరాపు రవి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా పోటీలు ప్రారంభం కావడంతో పాఠశాలల్లో సందడి నెలకొన్నది.మనిషి చదువుకే పరిమితం కాకుండా క్రీడలు, ఆటలు, పాటలు వంటివి అలవర్చుకోవాలి అని పెర్కొన్నారు.శారీరక దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి. చదువులో ఉండే ఒత్తిళ్లను విద్యార్థులు అధిగ మించేందుకు క్రీడలు ఉపయోగపడతాయి. క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు ప్రభుత్వం వివిధ రకాల పోటీలను నిర్వహిస్తూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ 'డబ్బీరు గణేష్ పట్నాయక్, జనసేన నాయకులు భూపతి నర్సింగరావు వ్యాయామ ఉపాధ్యాయులు,ఉపాధ్యాయులు,నాయకులు పాల్గొన్నారు.

## బుడితిలో జేసీ ఆకస్మిక తనిఖీలు



**సారవకోట, నవంబరు 28(వార్త):** బుడితి గ్రామంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన తహశీల్దార్ విజయలక్ష్మి, సీఎస్ఈ షరీఫ్న ధాన్యం సేకరణ ప్రక్రియపై పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం స్థానిక రైస్ మిల్లులో తనిఖీలు చేపట్టారు. మిల్లులోని స్టాక్ రిజిస్టర్, ధాన్యం సేకరణ తీరును పరిశీలించారు. ప్రభత్వ నిబంధనలు పాటించాలన్నారు.

## పూలేకు నివాళులర్పించిన మాజీమంత్రి



**నరసన్నపేట, నవంబరు 28(వార్త):** మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి, జిల్లా వైసీపీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణ దాస్ ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం నరసన్నపేట వైసీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. సంఘసంస్కర్త, కుల వివక్ష పట్ల నిరంతర పోరాటం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. అటువంటి మహోన్నత వ్యక్తి యొక్క సేవలు ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలన్నారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సులభ పద్ధతిలో విద్య నేర్పించాలి



**మందస, నవంబరు 28(వార్త):** విద్యార్థులకు సులభ పద్ధతిలో విద్య నేర్పించాలని మందస మండల విద్యాశాఖాధికారి మద్రిపాటి లక్ష్మణరావు అన్నారు. మందస మండలంలోని అంబుగాం పంచాయతీ లింబుగాం మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో గల అన్ని తరగతుల్లో గల విద్యార్థుల యొక్క సామర్థ్యాల ప్రగతిని పరిశీలించి, తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. 4, 5వ తరగతుల విద్యార్థులకు గణితంలో చతుర్విధ ప్రక్రియలను పరిశీలించి, సులువైన పద్ధతిలో ఎలా బోధించే విధానం తెలిపారు. ఉపాధ్యాయులు విద్దార్థులకు బోధించే విధానం సంతృప్తి వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా చతుర్విధ పరిక్రియలను సులభంగా, వేగంగా చేయడానికి గాను వేదిక్ గణితంలో కొన్ని సులువైన పద్ధతులు విద్యార్థులకు చెప్పారు. జాదుయి పితారా పెట్టెలో గల మెటీరియల్ అన్నీయూ స్టాక్ రిజిస్టర్ నమెదు చేయాలని, గ్రంథాలయ పుస్తకాల వినియోగం గురించి, విద్యార్థులకు గ్రంథాలయ పుస్తకాలు ఇవ్వాలని, ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చారు.

అంతేకాకుండా విద్యార్థుల పరీక్ష పుస్తకాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డిసెంబర్ 5న మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ గురించి అన్ని ఏర్పాట్లు చేయాలని, అదే రోజు ప్రోగ్రెస్ కార్డు ఇవ్వాలన్నారు. విద్యార్థులచే తల్లిదండ్రులకు ఆహ్వానం ఇవ్వాలని తెలిపారు. మధ్యాహ్నం భోజనం ప్రభుత్వ మెనూ ప్రకారం జరుగుచున్నదని ప్రధానోపాధ్యాయుడు మార్పు జగన్మోహనరావు, గున్న రాజు, తాతరావు, దున్న మన్మధరావు చెప్పారు.



## పథకాలు మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలి




**పలాస, నవంబరు 28(వార్త):** కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు 40శాతం సబ్సిడీతో 3 చక్రాల మోటార్ వాహనం సదుపాయం అందిస్తుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శుక్రవారం పలాస ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన(పి ఎం ఎం ఎస్ వై) స్కీం ద్వారా అందిన మూడు చక్రాల మోటార్ వాహనాన్ని పలాస శాసనసభ్యులు "గౌతు శిరీష " ప్రారంభించి లబ్ధిదారుడైన బైనపల్లి రామచంద్రరావుకు శుక్రవారం అందజేశారు. ఈ స్కీం యొక్క ఉద్దేశం చేపలు రవాణా చేసుకొనుటకు వీలుగా ఉంటుందని, దీనిపై పెట్టే ఖర్చు కూడా తగ్గుతుందని, ఈ యూనిట్ విలువ 3,00000 రూపాయలు కాగా ప్రభుత్వం ఇచ్చిన రాయితీ విలువ 1,20,000 రూపాయలు మిగిలిన లబ్ధిదారుని వాటా 1,80,000 రూపాయలుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వజ్రపు కొత్తూరు ఎఫ్ డివో, స్థానిక సర్పంచ్ పూర్ణ, టిడిపి నాయకులు పీరకట్ల విఠల్, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాశీబుగ్గ ఘటనలో మృతురాలి కుటుంబానికి వైస్సార్సీపీ ఆర్థిక సాయం

**ఇచ్ఛాపురం, నవంబరు 28(వార్త):** ఇటీవలి పలాస విజయ వెంకటేశ్వర దేవాలయంలో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన ఒడిశా గంజాం జిల్లా గుడ్డి పద్ర గ్రామం నకు చెందిన రంగాల రూప తండ్రి రంగాల ఢిల్లేసు గారికి 2లక్షల చెక్ ను వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున అందజేశారుఇటీవల పలాస విజయ వెంకటేశ్వర స్వామి ఆలయ తొక్కిసలాటలో మరణించిన వ్యక్తి కుటుంబానికి వైస్సార్సీపీ పార్టీ రూ. 2లక్ష నిధులు మంజూరు చేయగా దానికి సంబంధించిన రూ. 2లక్ష చెక్ బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ్ ,ఎమ్మెల్సీ నర్తు రామారావు , రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్, ఎంపీపీ బోర పుష్ప, కంచిలి జడ్పీటీసీ ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు,ఆసి మందాకిని, పిట్ట హేమలత,దుక్క ధనలక్ష్మి, సారధి పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో నగరంపల్లి హైస్కూల్ విద్యార్థుల సత్తా



**పలాస, నవంబరు 28(వార్త):** కృష్ణ జిల్లా కేంద్రం మచిలీపట్నంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి అండర్-14, కబడ్డీ పోటీలలో వజ్రపుకొత్తూరు మండలంలోని, నగరంపల్లి జడ్పి ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థి ఎన్. రాజకమల్, తొమ్మిదో తరగతి విద్యార్థిని బి. హారిక ద్వితీయ స్థానం సాధించారు. వీరికి శిక్షకులుగా వ్యాయామ ఉపాధ్యాయులు పి. గజేంద్ర రావు, జె. నారాయణ రావు వ్యవహరించారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు తలగాన హేమరావు, పీఎంసీ చైర్మన్ బి.లక్ష్మిపతి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. నేటి నుంచి గ్రిగ్స్ పోటీలు ఈ నెల 29, డిసెంబర్ -1న నగరంపల్లి జడ్పి ఉన్నత పాఠశాలలో వజ్రపుకొత్తూరు మండలస్థాయి బాలురు, బాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా ఎంపికలు జరుగుతాయని ప్రధానోపాధ్యాయులు టి. హేమరావు, వ్యాయమ ఉపాధ్యాయులు గజేంద్ర రావు, నారాయణ రావు తెలిపారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## రైతుల కళ్లల్లో ఆనందమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం

**పలాస, నవంబరు 28(వార్త):** రైతు కళ్లలో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమనీ పలాస నియోజకవర్గ ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు. శుక్రవారం పలాస నియోజకవర్గం పలాస మండలం కేదారిపురం గ్రామం లో" రైతన్న మీకోసం " కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఈసారి వర్షాలు బాగా కురవడంతో అన్ని చెరువుల్లో నీరు సంవృద్ధిగా ఉన్నాయని, రైతులు సకాలంలో పంటలు సాగు చేసుకుని బంగారు పంటలు పండించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వసంత్ కుమార్, ఏవో పోలరావు, ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షులు వంకల కూర్మారావు, టిడిపి నాయకులు పీరుకట్ల విఠల్, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు పెంచుతున్న ప్రభుత్వం

### -ధర్మాన కృష్ణదాస్ ఆవేదన



**నరసన్నపేట, నవంబరు 28(వార్త):** రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఇబ్బందులకు గురిచేస్తోందని మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ తీవ్రస్థాయిలో విమర్శించారు. నరసన్నపేట పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి వ్యవసాయాన్ని నిర్లక్ష్యంగా చూస్తున్నారని, విత్తనాల సరఫరా నుంచి ఎరువుల పంపిణీ వరకు రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్మాన కృష్ణ దాస్ మాట్లాడుతూ, "నాటి ప్రతిపక్షనేతగా వ్యవసాయం దండగ అని చెప్పిన వ్యక్తి నేడు ముఖ్యమంత్రి అయిన తర్వాత రైతుల సమస్యల పట్ల నిరాసక్తత చూపుతున్నారు" అని అన్నారు. పండిన వరి పంటను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులు రోడ్లపైనే పంటను ఉంచి అమ్మకానికి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. యదార్ధ ప్రభుత్వ బాధ్యత రైతు పంటను సకాలంలో కొనుగోలు చేసి, కనీస మద్దతు ధర అందించాల్సిందని ధర్మాన గుర్తుచేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులకు పంటల భీమా అమలు, సకాలంలో విత్తనాలు%-%ఎరువుల పంపిణీ, రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం సత్వర కొనుగోలు, రైతుల ఖాతాల్లో డబ్బుల వెంటనే జమల వంటి చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం గత ఒకటిన్నర సంవత్సరంగా రైతు సమస్యలపై సరైన అవగాహన లేకుండా వ్యవహరిస్తోందని, పండిన పంట విస్తీర్ణం పై కూడా స్పష్టమైన సమాచారం లేని పరిస్థితి నెలకొన్నదని ఆయన మండిపడ్డారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించే దిశగా కూటమి నాయకులు కనీస ప్రయత్నం చేయడంలేదని ధర్మాన తీవ్రంగా విమర్శించారు. "ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని రైతుల నుండి వెంటనే పండిన పంటను కొనుగోలు చేసి సహాయం చేయాలి. లేకపోతే రైతుల ఆవేదన మరింత తీవ్రమవుతుంది" అని సీఎం చంద్రబాబు నాయుడు, కూటమి నాయకులను ధర్మాన కృష్ణ దాస్ విజ్ఞప్తి చేశారు.

## పూలేకు రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ నివాళులు



**ఇచ్ఛాపురం, నవంబరు 28(వార్త):** గొల్లపూడిలోని బీసీ భవన్‌లో మహాత్మ జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బి.సి. కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి.ఉమాదేవి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోఆంధ్రప్రదేశ్ రెడ్డిక సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి మరియు కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీముఖలింగం జడ్పీహెచ్‌ఎస్‌లో టాలెంట్ టెస్ట్



**జలుమూరు, నవంబరు 28(వార్త):** శ్రీముఖలింగం జడ్పీహెచ్ఎస్‌లో గురువారం నిర్వహించబడిన టాలెంట్ టెస్ట్లో 123 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రభాకర్ రావు తెలిపారు. ఈ టెస్ట్ గీతా జయంతిని పురస్కరించుకొని నిర్వహించినట్లు తెలిపారు. నాలుగు మండలా ల్లో 123 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్లో ప్రథమ బహుమతిని ఎన్. హర్ష, జడ్పిహెచ్ఎస్ ఎల్ ఎన్ పేట, ద్వితీయ బహుమతిని పిటి రాహుల్, జడ్పీహెచ్ఎస్ శ్రీముఖలింగం, తృతీయ బహుమతిని సి. హెచ్ యశ్వంత్, ప్రోత్సాహక బహుమతిని పి.తేజేశ్వరి జడ్.పి.హెచ్.ఎస్ శ్రీముఖలింగం విజయం సాధించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం.వి.ఆర్.ఎస్ ప్రసాదరావు టాలెంట్ టెస్టులో అత్యధిక మార్కులు వచ్చిన వారికి బహుమతి ప్రధానం చేశారు. గీత సత్సంగ సభ్యులు రవిశంకర్ శ్రీనివాసరావు, దేవా, తేజేశ్వరరావు, ఆనందరావు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రభాకర్ రావు, సిబ్బంది మండల విద్యాశాఖ అధికారులకు దుశ్శాలువలతో సన్మానించారు. అదేవిధంగా గీత సత్సంగ సభ్యులు, ప్రధానోపాధ్యాయులను, దాస్ మాస్టారును మండల విద్యాశాఖ అధికారులు సన్మానించారు.

## జ్ఞానభారతిలో తల్లిదండ్రుల సమావేశం




**ఇచ్ఛాపురం, నవంబరు 28(వార్త):** జ్ఞాన భారతి పాఠశాల సెక్రెటరీ సీఈఓ జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ప్రి కేజి నుంచి రెండవ తరగతి వరకు విద్యార్థులు తల్లిదండ్రు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల విద్యా ప్రగతిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐబి పండ, మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## నరసన్నపేట డిప్యూటీ ఎంపీడీవోగా ద్రాక్షాయిని



**నరసన్నపేట, నవంబరు 28(వార్త):** నరసన్నపేట మండల పరిషత్ కార్యాలయ డిప్యూటీ ఎంపీడీవోగా పల్లి ద్రాక్షాయిని ని నియమించారు. శుక్రవారం జిల్లా అధికారులు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం నరసన్నపేట పంచాయితీ కార్య నిర్వహణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ద్రాక్షాయినికి, ఇటీవల జరిగిన పదోన్నతులలో భాగంగా డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి కల్పించారు. నరసన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో ఆమెకు నియమిస్తూ ఆదేశాలు రావడంతో ఆమె విధులలో చేరారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**పలాస, నవంబరు 28(వార్త):** మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలాస మున్సిపల్ కమిషనర్ ఐ శ్రీనివాసులు అన్నారు. పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష, చైర్పర్సన్ బల్ల గిరిబాబు ఆదేశాలతో శుక్రవారం మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కాశీబుగ్గ స్మశాన వాటికను పరిష్కరించారు. ఈ తనిఖీలో భాగంగా స్మశాన వాటికలో అధికంగా పెరిగిపోయిన పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో జంగల్ క్లియరెన్స్ చేయించడం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజలు కూడా పాల్గొని హర్షం వ్యక్త చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు మున్సిపల్ డిఇఇ కనకరాజు, మున్సిపల్ ఇంజనీరు కిరణ్ కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం మెప్మా ఆధ్వర్యంలో మహాజన సభ

**పలాస, నవంబరు 28, (వార్త):** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం మెప్మా ఆధ్వర్యంలో మహాజన సభను శుక్రవారం నిర్వహించారు.శ్రీ గాయత్రి స్లామ్ సమాఖ్య మహాజన సభ సమావేశానికి ముఖ్యఅతిథిగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ సంఘాలు బలోపేతంకు అందరూ కృషి చేయాలని వివరించారు. సంఘాలను రాజకీయంలోకి తీసుకురావద్దని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. డ్వాక్రా సంఘాలు తీసుకున్న రుణాలు వ్యాపార అభివృద్ధి కొరకు మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మల్ల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఐ. శ్రీనివాసులు, సిఎంఎం మోహన్, టిడిపి నాయకులు పీరుకట్ల విఠల్, సప్ప నవీన్, బడ్డ నాగరాజు, లోడగల కామేష్, జి సూర్యనారాయణ, పట్టణ ప్రముఖులు, మెప్మ సిబ్బంది ఆర్పీలు, సంఘ సభ్యులు అధ్యక్షులు రాజ్యలక్ష్మి, ప్రముఖులు తదితరులు హాజరయ్యారు.




# ప్రజా దర్బార్‌కు విశేష స్పందన



**పోలాకి, నవంబరు 28(వార్త):** కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నాడు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రజా దర్బార్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను, పలు శాఖలకు సంబంధించిన అభ్యర్థనలను %మీూా% కి తెలియజేశారు. ప్రజల యొక్క వ్యక్తిగత సమస్యలు మరియు గ్రామాభివృద్ధి, పథకాల అమలు, మౌలిక వసతుల పరిష్కారం వరకు వివిధ అంశాల పట్ల ప్రజలు అర్జీలు ఇవ్వడం జరిగింది. గ్రీవెన్స్‌లో ప్రజల అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులతో ప్రత్యక్షంగా మాట్లాడి తక్షణ పరిష్కారం కోసం ఆదేశాలు ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రాధాన్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ప్రజా దర్బార్‌లు నిరంతరం కొనసాగుతాయని ఎమ్మెల్యే తెలిపారు.ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను వినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దానగోర పాఠశాలలో సమస్యలను పరిష్కరించండి



**పలాస, నవంబరు 28(వార్త):** మా గిరిజన గ్రామాల్లో సమస్యలను పరిష్కరించలంటూ, మా గ్రామంలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలంటూ పలాస ఎమ్మెల్యే గౌతు పలాస శిరీషను గిరిజనులు వేడుకున్నారు. శుక్రవారం పలాస టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఆమెకు గిరిజనులు వినతిపత్రం అందజేశారు. ప్రజా దర్బారులో ట్రైబల్ వెల్ఫేర్ ప్రభుత్వ పాఠశాల దానగోరలోని సమస్యలను ఆమె దృష్టి తీసుకొచ్చారు. ప్రధానంగా వంటగది మంజూరు చేయాలని, అసంపూర్తిగా ఉన్న అదనపు భవనాన్ని పూర్తి చేయాలని, పాఠశాలకు ప్రహరిగోడను మంజూరు చేయాలని, పాక్షికంగా పాడైయి పోయిన పాఠశాల భవనాల్ని మరమ్మతులు చేయాలని విన్నవించుకున్నారు. వీటిపై సానుకూలంగా ఆమె స్పందిస్తూ త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సవర జగన్నాయకులు, ఆదివాసీ జేఏసీ మండలాధ్యక్షులు సవర సోమేశ్వరరావు పాల్గొన్నారు.

## పలాసలో క్రీడా పోటీలు



**పలాస, నవంబరు 28(వార్త):** పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో శుక్రవారం జరిగిన మండల స్థాయి కబడ్డీ, ఖోఖో ,వాలీబాల్ పోటీలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ అధ్యక్షతన క్రీడలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాతీయస్థాయి క్రీడాకారులు దాస్, రత్నాకర్, బి రమేష్ పాల్గొన్నారని పి తవిటయ్య తెలియజేశారు. పాఠశాల సిబ్బంది కార్యదర్శి పి. కృష్ణారావు, వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్. పద్మలోచన, ఎస్. చంద్రశేఖర్ వై. కే .హరినాథ్ ,పిరవికాంత్, బి. శంకర్రావు ఆర్ .శ్రీనివాసరావు గీత పాల్గొన్నారు. క్రీడ పోటీల్లో కబడ్డీ బాలురు సీనియర్ విభాగంలో మేధా, శ్రీ చైతన్య పోటీ పడగా, జూనియర్ విభాగంలో జి హెచ్ ఎస్ పలాస, కాశిబుగ్గ పోటీ పడగా, బాలికల సీనియర్ ఖోఖోవిభాగంలో ఎం జె పి బ్రాహ్మణతర్ల, పోటీ పడగా జూనియర్ విభాగంలో బ్రాహ్మణతర్ల ఎంజెపి పలాస గెలిచి జోనల్ మీటుకు ఎంపికైనయని తెలియజేశారు. శనివారం బాలురకు కోకో, వాలీబాల్, బ్యాడ్మింటన్ బాలికలకు కబడ్డీ జూనియర్ సీనియర్ విభాగంలో ఉంటుందని తెలిపారు.



## మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారమే రుణాలు



**మందస, నవంబరు 28(వార్త):** మహిళా సంఘాల పనితీరు ఆధారంగా పంచసూత్రాలను పరిగణలోనికి తీసుకుని, ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాల ప్రాప్తికి మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం ఆదాయాభివృద్ధికి రుణాలును మంజూరు చేస్తున్నట్లు వెలుగు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. మందస మండలంలోని పొత్తంగి, సిరిపురం గ్రామంలో మహిళా సంఘాలు పనితీరు, పుస్తక నిర్వహణ పరిశీలించి, సభ్యులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. అంతర్గత అప్పులతో పాటు సి.ఐ.ఎఫ్., స్త్రీ నిధి, ఉన్నతి, బ్యాంక్ లింకేజ్ తదితర రుణాలును టార్గెట్ ప్రాప్తికి బయో మెట్రిక్ చేయించి మాత్రమే మంజూరు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ రమేష్ తో పాటు వి.ఓ.ఏ.లు జయలక్ష్మి, భారతి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తిలారు రైల్వేస్టేషన్‌కు నూతన ఫుట్‌ఓవర్ వంతెన మంజూరు



**జలుమూరు, నవంబరు 28(వార్త):** తిలారు రైల్వే స్టేషన్కు నూతన ఫుట్ ఓవర్ వంతెన మంజూరైనట్లు అధికార వర్గాలు తెలిపాయి. దీంతోపాటు దూసి రైల్వే స్టేషన్ విజయనగరం జిల్లా కోరుకొండ 3 వంతులు మంజూరైనట్లు రూ.7 కోట్లు విడుదలైనట్లు అధికార వర్గాల నుంచి సమాచారం. వీటి పనులు మరో రెండు నెలల లోపు ప్రారంభించనున్నట్లు పలువురు అధికారులు వెల్లడించారు.

## నేడు కొండలోగాంలో ఎంఎల్‌ఏ శిరీషా పర్యటన

**మందస, నవంబరు 28(వార్త):** మందస మండలం లోని గిరిజన ప్రాంతమైన కొండలోగాంలో ఈ నెల 29న పలాస ఎంఎల్ఏ గౌతు శిరీషా పర్యటించనున్నారని తెలుగు దేశం పార్టీ మందస మండల అధ్యక్షుడు బావన దుర్యోధన చెప్పారు. ఉదయం 10.30 గంటలకు కొండలోగాంలో జరిగే 'రైతన్నా-మీకోసం' కార్యక్రమానికి ఆమె హాజరుకానున్నారన్నారు. మందస మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.





## పలాస-కాశీబుగ్గలో రేపు విద్యుత్ అంతరాయం

**పలాస, నవంబరు 28(వార్త):** పలాస డివిజన్‌లో ఆదివారం విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు 33/11 కేవీ సబ్ స్టేషన్ పెంటిభద్ర (కాశీబుగ్గ) మరమత్తులు చేపడుతున్నామని విద్యుత్ సిబ్బంది వెల్లడించారు. పాత జాతీయ రహదారి-5 లైన్ మరమత్తులు, చెట్టు కొమ్మలు తొలగించుటకొరకు విద్యుత్ నిలుపుదల చేస్తున్నామని విద్యుత్ సిబ్బంది తెలిపారు. అనంతపురం, పెంటి బద్ర, జయారంచంద్రపురం, పద్మనాభపురం, తాళభద్ర, నీలాపురం, నర్సిపురం, రైల్వేగేట్ డౌన్, పెసర పాడు, చినబాడాం, అంతరకుడ్డ ,రాజపురం, పాత జాతీయ రహదారి-5 రోడ్, కె టి రోడ్‌లో, కొంత సమ యం పాటు శ్రీనివాసనగర్, ఎండివో కార్యాలయం, రోటరీ నగర్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని కాబుగ్గ విద్యుత్ ఏఈ నాగభూషణరావు తెలిపారు.

# కిడ్నీ వ్యాధి మూలాలపై నివేదించండి

### - వైద్యులకు ఎమ్మెల్యే శిరీష ఆదేశం




**పలాస, నవంబరు 28(వార్త):** కిడ్నీమహమ్మారిని అంతం చేసేందుకు మూలాలు కనిపెట్టాలని, ప్రభుత్వానికి తక్షణమే నివేదిక సమర్పించాలంటూ పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శుక్రవారం పలాస ప్రభుత్వ కిడ్నీ రీసర్చ్ కేంద్రంలోప్రముఖ నెఫ్రాలజీ డాక్టర్ రవి రాజుని పలాస ఎమ్మెల్యే రాజుబేటి అయ్యారు. కిడ్నీ మహమ్మారిపై పరిశోధనల కొరకు వడివడిగా అడుగులు వేస్తూ కొన్ని దశాబ్దాలుగా ముఖ్యంగా ఉద్దాన ప్రాంతాన్ని, మైదాన ప్రాంతంలో అక్కడక్కడ పట్టిపీడిస్తున్న కిడ్నీ మహమ్మారిపై గత ప్రభుత్వాలు ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ నేటికీ ఎలాంటి కారణాలు కనిపెట్టలేకపోయారని ఎమ్మెల్యే ఆవేద వ్యక్తం చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం వారు వీటిపై సమగ్ర పరిశోధనలు జరిపి వీటి మూలాలను తెలుసుకొని వాటిపై తగిన చర్యలు తీసుకొనుటకు గాను ప్రముఖ నెఫ్రాలజీ వైద్యులు డాక్టర్ రవి రాజు గారి అధ్యక్షతన ఒక కమిటీని నియమించడం జరిగింది. డాక్టర్ రవి రాజుకి ఈ సమస్య పట్ల ఈ ప్రాంతం పట్ల సంపూర్ణమైనటువంటి అవగాహనతో ఒక బృందంతో పలాస శాసన సభ్యురాలు గౌత శిరీషతో ప్రత్యేకంగా భేటీ అయ్యి తగిన కార్యచరణతో ముందుకు వెళ్ళటానికి త్వరితగతిన పరిశోధనల నివేదికను ప్రభుత్వానికి నివేదించడానికి గాను చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యురాలు గౌతు శిరీష ఈ ప్రాంత ప్రజలను ఉద్దేశించి ప్రతి ఒక్కరూ ఈ బృందానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని శాంపిల్స్ సేకరించడానికి వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి వారికి సహకరిస్తే మంచి ఫలితాలు ఉంటాయని తెలియజేయజేశారు. వీరుతో పాటు వైద్యులు, టిడిపి నాయకులు తదితరులు ఉన్నారు.

## జలుమూరులో పూలేకు నివాళులు



**జలుమూరు, నవంబరు 28(వార్త):** సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు ఎనలేనివని హెచ్‌ఎం మాధవరావు తెలిపారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జలుమూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ.. అంటరానితనం, కుల వివక్షత పట్ల పూలే అవిశ్రాంత పోరాటం చేపట్టారన్నారు. ఆయన చేసిన సేవలు ఎందరికో ఆదర్శవంతమని పేర్కొన్నారు.

## నేడు రిటైర్డ్ టీచర్ సోమేశ్వరరావు సంతాపసభ



**మందస, నవంబరు 28(వార్త):** మందస మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన విద్యావేత్త, సోషల్ వర్కర్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు యెరుకోల సోమేశ్వరరావు ఈనెల 18న మరనిచ్చారు. ఆయన సంతాప సభ ఈ నెల 29(శనివారం)న హరిపురంలో నిర్వహిస్తున్నట్టు ఆయన భార్య యెరుకోల విజయలక్ష్మి, కుమారుడు వెంకట సమీరచక్రవర్తి చెప్పారు. హరిపురంలో గల గున్నయ్యనగర్లో సంతాపసభ నిర్వహిస్తున్నామన్నారు. మంచితనం, మానవత్వం, మూర్తీభవించిన మహెూన్నత వ్యక్తిత్వంతో విద్యార్థులతో పాటు సమాజ శ్రేయస్సుకు కృషి చేసిన సోమేశ్వరరావు మరణం తీరనిలోటన్నారు. సోమేశ్వరరావు మాస్టారు అభిమానులు, శిష్యులు, ప్రజలు చూపిన ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు. సోమేశ్వరరావు మాస్టారి సంతాప సభకు రావాలని వారు కోరారు.

## ఆదర్శ ఉపాధ్యాయుడు కిరణ్




**కవిటి, నవంబరు 28(వార్త):** జగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా సేవలందిస్తూ అనారోగ్య సమస్యతో మృతి చెందిన కిరణ్ మాస్టారు ఆదర్శ ఉపాధ్యాయుడని వక్తలు కొనియాడారు. కిరణ్ సంతాప సభను తన స్వగ్రామం కవీటిలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కవిటి గ్రామ పెద్దలు, అనేకమంది ఉపాధ్యాయులు, కిరణ్ స్నేహితులు ముందుగా కిరణ్ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనేకమంది సభలో మాట్లాడుతూ కిరణ్ ఒక స్నేహశీలి అని అభివర్ణించారు. తన స్నేహితుల తోనే గాక విద్యార్థులతోనూ ఉపాధ్యాయులతోనూ ఎంతో స్నేహంగా ఉంటూ విద్యార్థులను తన బోధనతో ఎంతో ఆకట్టుకున్నారని అన్నారు. ప్రతి విద్యార్థి చదువుల్లో ముందుండాలన్న తపనతో కిరణ్ పని చేసిన ప్రతిచోట విద్యార్థుల కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. వృత్తి పట్ల అంకిత భావం సమాజంలో ఆదర్శ స్వభావం కలిగిన కిరణ్ లేని లోటు పూడ్చలేనిదని వక్తలు పేర్కొన్నారు. కిరణ్ స్నేహితులు ఈ సందర్భంగా కంటతడి పెట్టారు. కార్యక్రమంలో సింహాచలపతి మాస్టారు, పాండవ రామారావు, పాండవ శేఖర్, సుండి కుల జిల్లా సంఘ కోశాధికారి రత్నాల శ్రీనివాసరావు, సామాజిక వర్గ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### ఏడు రోజులు పాటు..

## అరసవల్లి రథసప్తమి వేడుకలు

**శ్రీకాకుళం, నవంబరు28(వార్త):** అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారి రథసప్తమి మహెూత్సవం ఈసారి ఏడు రోజుల పాటు (జనవరి 19 నుంచి 25 వరకు) అంగరంగ వైభవంగా నిర్వహించాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. భక్తులకు సౌకర్య వంతమైన సుదర్శనం కల్పించడమే ప్రధాన లక్ష్యంగా... కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్ తదితరులు శుక్రవారం కలెక్టరేట్‌లో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఏడు రోజుల పాటు దేవస్థానాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, ప్రతి రోజు ఒక ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించాలని, ఇందుకోసం ప్రధాన అర్చకులతో సంప్రదించాలని మంత్రి సూచించారు. క్యూ లైన్లపై ఒత్తిడి తగ్గించేందుకు ఆన్‌లైన్ టికెట్లను క్యూఆర్ కోడ్‌తో అందుబాటులోకి తెచ్చి, భక్తుల రద్దీని ఏడు రోజులకు విస్తరించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రత, సౌకర్యాల విషయంలో రాజీపడవద్దని సమీక్షలో స్పష్టం చేశారు. ఆలయం, కొత్త సాంస్కృతిక మైదానం, నగరం మొత్తం సీసీ కెమెరాల నిఘాలో ఉండేలా పర్యవేక్షణ పెంచాలని కలెక్టర్ సూచించారు. నిష్క్రమణ పాయింట్ వద్ద భక్తులకు ఉచితంగా లడ్డూ ప్రసాదాలను అందించడంతో పాటు, కోవా వంటి నాణ్యమైన వైవిధ్య ప్రసాదాల పంపిణీపై కూడా దృష్టి సారించాలని నిర్ణయించారు. ఉప రాష్ట్రపతి ఏదో ఒక రోజు ఉత్సవానికి హాజరయ్యే అవకాశం ఉన్నందున, అందుకు తగ్గట్టుగా ప్రోటోకాల్, భద్రతా ఏర్పాట్లు చేయాలని, రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఆహ్వాన పత్రాలు పంపాలని అధికారులు తీర్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ, ఏడు రోజులు ఉత్సవాలు నిర్వహించడం ద్వారా జిల్లాకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు వస్తుందని తెలిపారు. ఉత్సవాల ప్రారంభం రోజున సూర్య నమస్కారాలు, శోభాయాత్రతో పాటు, ఆ ఏడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి ఆటల పోటీలను కూడా నిర్వహించాలని ప్రతిపాదించారు. కార్పొరేషన్ అధికారులు వెంటనే నగరాన్ని, ముఖ్యంగా జాతీయ రహదారిపై నుంచి అరసవల్లికి వచ్చే దారులను శాశ్వత ప్రాతిపదికన సుందరీకరించడానికి ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ఈ 'సప్తాహ సూర్య మహెూత్సవం' ద్వారా శ్రీకాకుళం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని చాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీఆర్వో లక్ష్మణ మూర్తి, ఆర్డీవోలు సాయి ప్రత్యూష, కృష్ణ మూర్తి, గణేష్, డీఎస్పీ వివేకానంద, అరసవల్లి ఈవో ప్రసాదరావు, ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.




## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అన్యాయం

### -అన్నిరంగాల్లో ప్రభుత్వం విఫలం - భవిష్యత్ వైసీపీదే -మూలిపాడులో పార్టీ శ్రేణుల నిరసన ర్యాలీ



**మందస, నవంబరు 28(వార్త):** మూలిపాడులో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరసనగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ర్యాలీ, నిరసన సర్పంచ్ గుసిరి వెంకటరావు అధ్యక్షతన నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మందస మండలం మూలిపాడు పంచాయతీ గ్రామంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ ప్రజా ఉద్యమం, రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేశారు. జగన్ మోహన్ రెడ్డి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పేద విద్యార్థులకు ఎంతగానో ఆదుకుంటున్నాయన్నారు. (

పభుత్వ విద్య, వైద్యం అందరికీ చేరాలన్న ఆయన దృఢ సంకల్పం నెరవేరుతున్న తరుణంలో చంద్రబాబు ఆ ఆశలపై ప్రైవేటీకరణ అనే తుపాకీ గురిపెడుతున్నారన్నారు. పేదల కన్నీళ్లు ఎవరు తుడుస్తారని వక్తలు ప్రశ్నించారు. కోటి సంతకాల ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలని, పేదల భవిష్యత్తు మార్చే శక్తి మన వైస్సార్సీపీ చేతుల్లోనే మాత్రమే ఉందన్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు దల్లి జానకిరెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ పెద్దలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గుసిరి వెంకటరావు, ఎంపీపీ డొక్కరి దానయ్య, సొర్ర ఢిల్లీశ్వరావు, పులారి పీతాంబరం, దున్న హరికృష్ణ, ఐటీ వింగ్ అధ్యక్షుడు బత్తిని లక్ష్మణ్, బెలమర జీవన్, రాపాక శేషగిరి, గొరకల తారకేశ్వరరావు, మట్ట జయరాం, పంచాయతీలోని ముఖ్య నాయకులు గౌరహరిమహంతి, రామచంద్రచౌదరి, ఇళ్ల భోగేశ్వరరావు, వినోద్ కుమార్ పాణిగ్రహి, కలిగాన ప్రశాంత్, టెంక కోదండరావు, శ్యామ్ గుణ, గుసిరి నాగేశ్వరరావు, బొందల వెంకటరావు, సన్నశెట్టి ఎంగిలినాయుడు, పురుషోత్తం, పిట్ట జయరాం, సీహెచ్ లోకేశ్వరరావు, వజ్జల పాపారావు, తెలుకుల దుదిష్టి తదితరులు పాల్గొన్నారు.



## జీఆర్ పురంలో ముగిసిన గ్రిగ్స్ పోటీలు





**మందస, నవంబరు 28(వార్త):** గుడారిరాజమణిపురం(వీర గున్నమ్మపురం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న గ్రిగ్స్ పోటీలు ముగిశాయి. రెండు రోజుల పాటు ఈ పోటీలు రసవత్తరంగా జరిగాయి. బాలికల కబడ్డీ , బాలుర వాలీబాల్, ఖోఖో, బాలురు, బాలికల బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. రెండవ రోజు జరిగిన పోటీల్లో విజేతలను ప్రకటించారు. సీనియర్ వాలీబాల్ విభాగంలో చీపి, హరిపురం, ఖోఖో లో బాయ్స్ సీనియర్ విభాగంలో కృష్ణాపురం, చీపి, ఖోఖో జూనియర్ బాయ్స్ విభాగంలో చీపి, జీఆర్ పురం, బ్యాడ్మింటన్ సీనియర్ విభాగంలో వివేకానంద స్కూల్, బ్యాడ్మింటన్ జూనియర్ బాయ్స్ విభాగంలో కైజాన్ స్కూల్, జీఆర్ పురం, బ్యాడ్మింటన్ సీనియర్ విభాగంలో కైజన్, కేజీబీవీ, జీఆర్ పురం, బ్యాడ్మింటన్ జూనియర్స్ గర్ల్స్ విభాగంలో జీఆర్ పురం, కేజీబీవీ గెలుపొందాయి. ఈ జట్లు నియోజకవర్గంపోటీలకు అర్హత సాధించాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు జీఆర్ పురం గ్రామ యువ నాయకుడు జి.హరీష్ స్పాన్సర్ చేశారు. బహుమతుల ప్రధానోత్సవానికి స్థానిక హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కె.రమణమూర్తి అధ్యక్షత వహించారు. మందస మండల ఎంఈఓ ఎం.లక్ష్మణరావు, ఎస్ఎంసీ చైర్మన్ కుమారస్వామి, కుంటికోట గ్రామపెద్దలు లక్ష్మణరావు, స్థానిక బీసీ హాస్టల్ వార్డెన్, పాఠశాల ఉపాధ్యాయ, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.



## కళ్లెదుటే తల్లి మృతి

### * స్కూటీపై ఆసుపత్రికి తల్లిని వెళుతుండగా ఢీకొన్న లారీ
### * అక్కడికక్కడే తల్లి మృతి * కన్నీరుమున్నీరైన కుమారుడు

**శ్రీకాకుళం క్రైం, నవంబర్ 28 (వార్త):** కళ్లెదుటే తల్లి మృతి చెందడంతో ఆ కుమారుడు విలపిస్తున్న తీరు అక్కడున్న వారిని కన్నీటి పర్యంతమయ్యారు. వివరాల్లోకి వెళితే.. బూర్జ మండలం కొల్లివలస గ్రామానికి చెందిన సున్నగొప్పల మణికంఠ తన తల్లి భానుమతికి స్కూటీపై శ్రీకాకుళం ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు శుక్రవారం బయలుదేరాడు. ఆమదాలవలస ఫ్లైఓవర్ వద్ద శ్రీకాకుళం వైపునుంచి పాలకొండ వైపు కొబ్బరికాయల లోడుతో వెళుతున్న లారీ వీరి స్కూటీని ఢీకొంది. ఈ ఘటనలో భానుమతి అక్కడికక్కడే మృతి చెందగా, మణికంఠకు తీవ్రగాయాలయ్యాయి. గాయాలపాలైన మణికంఠ.. తల్లి మృతదేహం వద్దకు చేరి కన్నీరుమున్నీరయ్యాడు. మణికంఠ తలకు తీవ్ర గాయమై రక్తం కారడంతో స్థానికులు అక్కడికు చేరుకుని ఆయనకు కట్టుకట్టారు. పోలీసులకు సమాచారం అందించారు. శ్రీకాకుళం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డ్రంకెన్ డ్రైవ్ కేసులో 12 మందికి జరిమానా

**శ్రీకాకుళం క్రైం, నవంబర్ 28 (వార్త):** మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన 12 మందికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ టెక్కలి కోర్టు జడ్జి మూధురి శుక్రవారం తీర్పు చెప్పారని టెక్కలి సీఐ విజయకుమార్, నందిగాం ఎస్ఐ షేక్ మహ్మద్ అలీ తెలిపారు. టెక్కలి పోలీస్‌స్టేషన్ పరిధిలో పలు వాహనదారులను డ్రంకెన్ డ్రైవ్ తనిఖీ చేయగా టెక్కలికి తలగాపు బాబూరావు, మాకువరం గ్రామానికి చెందిన అరసవల్లి రవి పట్టుబడ్డారు. అలాగే నందిగాం మండలానికి చెందిన కొల్లి సీతయ్య, రాజు చౌదరి, కొర్జాన దుర్యోధన, మట్ట మోహనరావు, అంబోడి జోగారావు, శిర్ల ప్రసాద్, తెంబూరు సోమేశ్వరరావు, సనపల రామారావు, కోమటూరు భాస్కరరావు, దుప్పలపూడి శంకరరావు డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడ్డారు. వీరిని టెక్కలి, నందిగాం పోలీసులు టెక్కలి కోర్టులో హాజరుపరిచారు. ఒక్కొక్కరికి రూ.10 వేలు జరిమానాను జడ్జి విధించారు. జరిమానా చెల్లించకుంటే పది రోజులు జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

## ఆటో డ్రైవర్‌కు ఏడు రోజుల జైలు

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులో ఆటో డ్రైవర్ ఎన్ని శ్రీనివాసరావుకు శుక్రవారం ఏడు రోజుల జైలుశిక్ష పడిందని ట్రాఫిక్ సీఐ వానపల్లి రామారావు తెలిపారు. శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆటో డ్రైవర్ నిబంధనలకు వ్యతిరేకంగా ఆటో నడపడంతో పోలీసులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసి శుక్రవారం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. ఈ మేరకు ఆయనకు ఏడు రోజుల జైలు శిక్ష విధించినట్టు సీఐ తెలిపారు.

## వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

శ్రీకాకుళం నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక రామకృష్ణనగర్‌లో ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లోని ఓ ప్లాట్‌లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు టూటౌన్ పోలీసులు శుక్రవారం దాడి చేశారు. నిర్వాహకురాలితో పాటు ఇద్దరు యువతులను, ఒక విటుడిని అదుపులోకి తీసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్టు సీఐ ఈశ్వరరావు తెలిపారు. గతకొద్ది నెలలుగా ఇక్కడ గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం జరుగుతోంది. దీనిపై స్థానికులు కొందరు పోలీసులకు సమాచారం అందించడంతో వారు దాడి చేసి పట్టుకున్నారు.

## పతి చితికి నిప్పు పెట్టిన సతి



**ఇచ్ఛాపురం,నవంబరు 28(వార్త):** భర్తకి భార్య తలకొరివి పెట్టిన సంఘటన ఇచ్ఛాపురంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. కార్జీవీధికి చెందిన రోకల్ల తారకేష్ (52) అనారోగ్యం మృతి చెందాడు. ఇతనికి ఇద్దరు కుమార్తెలు వీరికి వివాహం అయిపోయింది. ఇతనికి మగ పిల్లలు లేక పోవడంతో భార్య దమయంతి తలకొరివి పెట్టిన దహన సంస్కారాలు నిర్వర్తించింది. బాహుదా నది స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

## పది పరీక్ష ఫీజుల గడువు పొడిగింపు

**శ్రీకాకుళం, నవంబరు28(వార్త):** జిల్లాలో గల అన్ని యాజమాన్యం గల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి విద్యార్థులు ఫీజు చెల్లించేందుకు గాను గడువును పెంచిందని డీఈవో రవిబాబు తెలిపారు. 2025-26 సంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్ష ఫీజు ఎటువంటి అపరాధ రుసుము లేకుండ చెల్లించడానికి డిశంబరు 6 వరకు గడువు పొడిగించినట్లు పేర్కొన్నారు. రూ.50ల రుసుంతో డిశంబరు 7 నుండి 9 వరకు, రూ.200లు రుసుంతో డిశంబరు 10 నుండి 12 వరకు, రూ.500ల అపరాధ రుసుముతో డిశంబరు 13 నుండి 15 వరకు చెల్లించవచ్చన్నారు. ప్రధానోపాధ్యాయులు https://bse.ap.gov.in వెబ్ సైటు లో తమ స్కూల్ లాగిన్‌లో లాగిన్ అయి విద్యార్థి వివరాలు ధృవీకరణ చేసి ఫీజు చెల్లించాలని డీఈవో అన్నారు.

## టెక్కలి డివిజన్‌కు నందిగాం

### * అభ్యంతరాలుంటే తెలియజేయండి: కలెక్టర్

**శ్రీకాకుళం, నవంబరు28(వార్త):** జిల్లా పరిపాలనా సౌలభ్యం కోసం, నందిగాం మండలాన్ని ప్రస్తుతం ఉన్న పలాస రెవెన్యూ డివిజన్ నుండి టెక్కలి రెవెన్యూ డివిజన్‌కు మారుస్తూ జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దింకర్ పుండ్కర్ ప్రాథమిక నోటిఫికేషన్ (జీవోఆర్టీ.1490) జారీ చేశారు. ఈ ప్రతిపాదనపై ఏవైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే, గెజిట్ ప్రచురణ అయిన తేదీ (27.11.2025) నుండి 30 రోజుల్లోపు రాతపూర్వకంగా కలెక్టర్ కార్యాలయంలో సమర్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546